The Department of Library in association with IQAC celebrated **''National Library Week"** from 14-11-2023 to 20-11-2023. All the UG & PG students are invited to join the celebrations. In this we are invited a Chief Guest Sri N.Samba Siva Rao, Director of Sudheer Timbar Depot Vuyyuru, A Lecture was organized to educate the students on how best they can make use of the library. On behalf of this different competitions are conduct to the students, The Winners was awarded the prize by the Chief Guests.






ప్రజాకాంక్ష

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు




ఉయ్యూరు (ప్రజాకాంక్ష – రమేష్) నవంబర్ 20: ఉయ్యూరు స్థానిక ఎ.జి అండ్ ఎస్.జి. సిద్ధార్థ కళాశాల గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు జరిగిన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఘనంగా నిర్వహించి విజేతలకు బహుమతులను ముఖ్య అతిథులచే ప్రధానం చేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎన్. సాంబశివ రావు సుధీర్ టింబర్ డిపో ఉయ్యూరు, విద్యార్థులను వుద్దేశించి విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి.శ్రీరామ్ ప్రతి విద్యార్థి రోజులో కొంత సమయం గ్రంథాలయానికి వెళ్ళి పుస్తక పఠనం చేయడం ద్వారా సాధించ దలుచుకున్న గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె. సత్యన్నారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి. వినయ కుమార్, గ్రంథాలయాల ఉపయోగాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల గ్రంథాలయ అధికారి టి. రాము, అసిస్టెంట్ లైబ్రేరియన్ టి. నళిని, జి. ఉమాదేవి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

epaper/prajakanksha.in/dt.21-11-23.

MagiCut